


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

### సజీవుడు

**మూలవాక్యము:**

**లూకా 24:5** వారు భయపడి ముఖములను నేల మోపి యుండగా వీరు– సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదుకుచున్నారు.

**ఆది 43:7** వారు– ఆ మనుష్యుడు– మీ తండ్రి యింక సజీవుడైయున్నాడా? మీకు సహోదరుడు ఉన్నాడా అని మమ్మును గూర్చియు మా బంధువులను గూర్చియు ఖండితముగా అడిగినప్పుడు మేము ఆ ప్రశ్నలకు తగినట్టు అతనికి వాస్తవము తెలియచెప్పితిమి– మీ సహోదరుని తీసికొని రండని అతడు చెప్పునని మాకెట్లు తెలియుననిరి.

**1. యెహోవాను హత్తుకుంటే సజీవులు**

**ద్వితీయో 4:4** మీ దేవుడైన యెహోవాను హత్తుకొనిన మీరందరును నేటి వరకు సజీవులైయున్నారు.

**2. విమోచకుడు సజీవుడు**

**యోబు 19:25** అయితే నా విమోచకుడు సజీవుడు అనియు.

**3. సజీవులకు ఉండే వెలుగు**

**యోబు 33:29** ఆలోచించుము, నరులు సజీవులకుండు వెలుగు చేత వెలిగింపబడునట్లు

**4. సజీవుల దేశములో యెహోవా దయ:**

**కీర్తన :27:13** సజీవుల దేశమున నేను యెహోవా దయను పొందుదునన్న నమ్మకము నాకు లేని యెడల నేనేమవుదును? యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము.

**5. కరువులో సజీవులు**

**కీర్తన 33:18,19** వారి ప్రాణమును మరణము నుండి తప్పించుటకును కరువులో వారిని సజీవులనుగా కాపాడుటకును

యెహోవా దృష్టి ఆయనయందు భయభక్తులు గలవారి మీదను ఆయన కృపకొరకు కనిపెట్టు వారి మీదను నిలుచుచున్నది.

**6. సజీవులు యెహోవా క్రియలు వివరిస్తారు.**

**కీర్తన 118:17** నేను చావను సజీవుడనై యెహోవా క్రియలు వివరించెదను.

**7. సజీవులున్న భూమి మీద దేవుడే స్వాస్థ్యము.**

**కీర్తన 142:5** యెహోవా, నీకే నేను మొఱ్ఱపెట్టుచున్నాను. నా ఆశ్రయదుర్గము నీవే సజీవులున్న భూమి

మీద నా స్వాస్థము నీవే అని నేననుకొంటిని.

**8. క్రీస్తు సజీవులున్న భూమిలో కొట్టివేయబడ్డారు.**

**యెషయా 53:8** అన్యాయపు తీర్పునొందిన వాడై అతడు కొనిపోబడెను. అతడు నా జనులు యతిక్రమము ను బట్టి మొత్తబడెను గదా. సజీవులు భూమిలో నుండి అతడు కొట్టివేయబడెను అయినను అతని తరము వారిలో ఈ సంగతి ఆలోచించినవారెవరు?

**9. సజీవుల మహాసైన్యం**

**యెహె 37:10** ఆయన నాకాజ్ఞాపించినట్లు నేను ప్రవచింపగా జీవాత్మ వారిలోనికి వచ్చెను; వారు సజీవులై లేచి లెక్కింప శక్యము- కాని మహా సైన్యమై నిలిచిరి.

**10. దూరదేశములోని సజీవులు**

**జెకర్యా 10:9** అన్యజనులలో నేను వారిని విత్తగా దూరదేశములలో వారు నన్ను జ్ఞాపకము చేసికొందురు, వారును వారి బిడ్డలును సజీవులై తిరిగి వత్తురు.

**11. సజీవుల దేవుడు**

**మత్తయి 22:33** ఆయన సజీవులకే దేవుడు గాని మృతులకు దేవుడు కాడని వారితో చెప్పెను.

**12. సజీవునిగా కనుపరుచుకొనుట**

**అ.కా 1:3** ఆయన శ్రమపడిన తరువాత నలువది దినముల వరకు వారికగపడుచు, దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచు, అనేక ప్రమాణములను (లేక, రుజువులను) చూపి వారికి తన్ను తాను సజీవునిగా  కనుపరచుకొనెను.

**13. సజీవుల న్యాయాధిపతి**

**అ.కా 10:42** ఇదియు గాక దేవుడు సజీవులకును మృతులకును న్యాయాధిపతినిగా నియమించిన వాడు ఈయనే అని ప్రజలకు ప్రకటించి దృఢ సాక్ష్యమియ్యవలెనని మాకు ఆజ్ఞాపించెను.

**14. మృతులను సజీవులుగా చేయువాడు**

**రోమా 4:17** తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా మృతులను సజీవులనుగా చేయువాడును, లేని వాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుని యెదుట, అతడు మనకందరికి తండ్రియైయున్నాడు. ఇందును గూర్చి నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని అని వ్రాయబడియున్నది.

**15. సజీవుల ప్రభువు**

**రోమా 14:9** తాను మృతులకును సజీవులకును ప్రభువై యుండుటకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రదికెను.

**16. సజీవులు యేసు నిమిత్తము మరణమునకు అప్పగింపబడుట**

**2కొరింథీ 4:11** ఏలయనగా, యేసు యొక్క జీవము కూడ మా మర్త్య శరీరమునందు ప్రత్యక్షపరచబడినట్లు సజీవులమైన మేము ఎల్లప్పుడు యేసు నిమిత్తము మరణమునకు అప్పగింపబడుచున్నాము.

**17. ప్రభువు రాకడ వరకు సజీవులు**

**1 థెస్స 4:15** మేము ప్రభువు మాటను బట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడ వరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించినవారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము.

**18. సజీవుల మేఘప్రయాణము**

**1 థెస్స 4:17** ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద (మేఘముల యందు) కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము.

**19. సజీవుల తీర్పు**

**2 తిమోతి 4:1** దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తుయేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షత తోడు ఆయన రాజ్యము తోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా

## ALERTS:-

**యేసుక్రీస్తు పైన మనుష్యుల ఆరోపణ:**

**1. మత్తయి 27:63** అయ్యా, ఆ వంచకుడు సజీవుడై యుండినప్పుడు మూడు దినములైన తరువాత నేను లేచెదనని చెప్పినది మాకు జ్ఞాపకమున్నది.

**2. యుగయుగములు సజీవుడు: క్రీస్తు**

**ప్రకటన 1:18** నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి.